# గేదె - తీగ

జీలకర్ర గూడెంలో కొత్తగా కాపరంపెట్టాడు సీతారామయ్య. తనవారన్నా, తనవారి వస్తువన్నా అమితమైన గౌరవం సీతారామయ్యకి. సూరమ్మ సీతారామయ్య భార్య. సుగుణవతి. భర్తకి అనుకూలురాలు. ఇల్లు కదలి ఎఱుగదు. ఇప్పటివారివలె సూరమ్మకి బయటకు రావడం అంటే యిష్టం వుండదు. తన భర్త మొండి పట్టుదల మనిషి అన్న సంగతి తెలిసికూడా వివాహం చేసుకొంది సూరమ్మ. సీతారామయ్య పొలంనుంచి రాగానే వేడినీళ్లు సిద్ధపరచి సబ్బు పెట్టి వీపంతా తోముతుంది. అతని స్నానమై అన్ని పనులూ అయ్యేసరికి రాత్రి 9 గంటలు అవుతూండేది. అప్పటివరకూ సూరమ్మ మంచినీళ్ళు కూడా ముట్టుకోదు. సూరమ్మ పుట్టింటివారు ప్రక్కవీధిలోనే వున్నారు.

సీతారామయ్య కూడా సూరమ్మని ప్రేమగా చూస్తూంటాడు. సూరమ్మ ఏది కోరినా యిస్తూంటాడు. కానీ సీతారామయ్యకీ సూరమ్మకీ ఒక్క విషయంలో మాట కలవదు. సూరమ్మ వేళాకోళానికైనా అత్తారివైపువారిని ఏమీ అనకూడదు. ఆ విషయంలో భార్యను వ్యతిరేకిస్తాడు సీతారామయ్య.

సీతారామయ్య ఒకనాటి రాత్రి 8 గంటలసమయంలో పొలంపనులు అన్నీ పెందఱాళ్లే పూర్తి చేసుకొని యింటికొచ్చాడు. సూరమ్మ వేడినీళ్లు పెట్టింది. సీతారామయ్య స్నానం, భోజనం పూర్తిచేసుకొని వీధిలో అరుగుమీద కూర్చున్నాడు. వంటయింటిలో పనులన్నీ పూర్తిచేసుకొని వచ్చి భర్తపక్కన కూర్చుంది సూరమ్మ.

"మనకి ఒక గేదె వుంటే బాగుండునండీ. పొలం వుంది కాబట్టి గడ్డికి కరువుండదు" అంది శాంతంగా సూరమ్మ.

"అవును. రేపు సంతకెళ్ళి కొనుక్కురావాలి. నేనూ వారం రోజులనుంచి ఆలోచిస్తున్నాను ఆ విషయంగురించి." అన్నాడు సీతారామయ్య.

"రేపు కొంటారా?" తిరిగి ప్రశ్నించింది సూరమ్మ.

"వీలునుబట్టి కొంటాను. అసలు గొడ్డిగేదెను కొందా మనుకుంటున్నాను. మనం మేపగలమో లేదో అని సంకోచిస్తున్నాను" అన్నాడు సీతారామయ్య.

"మనం యిద్దరం, మనకి గొడ్డిగేదె ఎందుకండీ! పూటకి మూడు తవ్వలు పాలు యిచ్చే గేదె వుంటే చాలండీ" అంది సూరమ్మ.

"సరే! యింతకీ గేదె కొంటే మజ్జిగ ఎక్కువైతే ఎవరికి పోస్తావు" అన్నాడు సీతారామయ్య.

"మావాళ్ళకి పోస్తాను" అ...
తడుముకోకుండా చెప్పిం...
సూరమ్మ.

"నీ బుద్ధి పోనిచ్చావుకాదు. మ...
వాళ్ళకే పొయ్యాలి. మీ వాళ్ళ...

## ఆచంట గోపాలకృష్ణ

పొయ్యటానికి వీలులేదు" అన్నాడ...
సీతారామయ్య.

"మావాళ్ళకే పోస్తాను ఏ...
తప్ప" అంది సూరమ్మ.

"మావాళ్ళకి పోసి యింక ఏవ...
యినా మిగిలింది మీ వాళ్...
ముఖాన్ని తగలెయ్యి" అన్నాడ...
సీతారామయ్య కొంచెం కో...
స్థాయిలో.

"ముందు మావాళ్ళకి పోసి మి...
లగా మీవాళ్ళకి పోస్తాను" అం...
సూరమ్మ.

"అల్లా వీల్లేదు."

---

మేనేజరు తను హాల్లోకి వచ్చినప్పుడల్లా ఉద్యోగులు లేచి నుంచోవాలని కట్టడి చేశాడు. కొత్తగా పొద్దున్నే ఉద్యోగంలోకి వచ్చిన యువకుడు అందరితోపాటు తనూ నుంచున్నాడు. అయిదు నిమిషాల తరవాత మళ్ళీ మేనేజరు హాల్లోకి రాగా మళ్ళీ నిలబడ్డాడు. మూడోసారి మేనేజరు రాగా మళ్ళీ విసుక్కుంటూ నిలబడి పక్కన ఉద్యోగిని అడిగాడు: "మన మేనేజరుగారి పేరేమిటన్నావు?"

"జనగణమన," అని సమాధానం.

"ఏం, మా వాళ్లేనా అంత తీసి పోత" అంది సూరమ్మ.

"అవును. గేదెను కొంటున్నది నేను."


దగ్గు దగ్గు దగ్గు దగ్గు

అచీ!

దగ్గు దగ్గు దగ్గు దగ్గు

అచీ!

దగ్గు దగ్గు దగ్గు దగ్గు

అచీ!

దానిని ఆపుడు!

అరవై సంవత్సరముల పైనుంచి దగ్గు నివారిణిగా రుజువైన పెర్టుసిన్ టెష్నర్‌తో దానిని ఆపుడు. కోరింత దగ్గులతో సహా అన్ని దగ్గులను క్షేమముగాను త్వరితముగాను స్వస్థపరుచును. పెర్టుసిన్ కొనుడు!

అందరు కెమిస్టుల వద్దను లభించును

ఇండియాలో తయారుచేయువారు

ఇన్‌ఫా లిమిటెడ్, పోస్టు బాక్సు నెం. 1041, బొంబాయి-1

దిగువ వారితో చేసుకున్న ఒడంబడిక ప్రకారము

ఎటెఫా లిమిటెడ్, షాన్ లీచ్‌టెన్‌స్టెయిన్

స్విస్ కస్టమ్ అండ్ ఎకనామిక్ టెర్రిటరీ

ILY-12 TEL


"అయినా, అధికారం నాకూ వుంది."

"నీకు వీసమంతయినా లేదు" అన్నాడు సీతారామయ్య.

"ఎందుకు లేదు. మా వాళ్ళూ మనుషులే" అంది సూరమ్మ. మాటా మాటా పెరిగిపోయింది. సీతారామయ్య కోపం ఆపుచేసుకోలేకపోయాడు. సూరమ్మని పట్టుకొని కొట్టాడు. ఆ రాత్రికి రాత్రే ప్రక్క వీధిలో వున్న సూరమ్మ తల్లిదండ్రులకు అప్పగించేశాడు సూరమ్మని.

ఆలు లేదు, చూలు లేదు కొడుకు పేరు సోమలింగంట! పూర్వం యిద్దరు భార్యాభర్తలు. వాళ్ళు కాపురం వుంటున్న వాటాలో పై భాగం కేసి చూసి ఒక వెదురుబొంగు పడిపోయేట్లా వుంటే భయపడి భార్య అందిట భర్తతో "ఏమండీ! రేపు మనకి అబ్బాయి పుడితే ఆ వెదురు మన అబ్బాయి ఉయ్యాలామీద పడి, గాయపడిపోతాడండీ మన అబ్బాయి" అని రాగాలు తీయటం మొదలెట్టిందట. అప్పుడు భర్త కూడా భార్య ఏడుపుతో శ్రుతి కలిపాడట. అల్లా వుందీ మన సీతారామయ్యా, సూరమ్మల పోట్లాట!

అల్లుడు చేసినపనికి చాలా విచారించారు సూరమ్మ తల్లిదండ్రులు. ఎటూ పాలుపోలేదు వాళ్ళకి. సూరమ్మని ఎల్లాగయినా భర్తవద్దకు పంపాలని చాలా ప్రయత్నించారు సూరమ్మ అన్నగార్లు - రాముడు, శీనయ్య. చెల్లెలంటే వారికి అపరమితమైన అనురాగం.

నాలుగు నెలలు గడిచాయి. సీతారామయ్యకి ఏమీ తోచటం లేదు. ఇల్లు అంతా సంస్కారం లేక

వివాహ ధర్మాన్ని గూర్చి ఒకామె ఉపన్యసిస్తూ అన్నది: "భార్య అంటే సహధర్మచారిణి. నెహ్రూగారు చెప్పినట్టు సహజీవన సూత్రం మీద నే కుటుంబం ఆధారపడి ఉంది. ఇంట్లో కలతలు రాకుండా ఉండాలంటే భార్య చెప్పినట్లు భర్త చెయ్యాలి. భార్య సినిమాకి వెడదామంటే భర్త సినిమాకి వెళ్లాలి. భార్య వంట చేస్తుంటే భర్త కూడా సహాయపడాలి. భార్య అంట్లు తోముతుంటే భర్త సహాయపడాలి—"

సభికుల్లో ఒకడు - "భార్య కోపగిస్తే?" అని ప్రశ్నించాడు.

నానా చిందరవందరగానూ వుంది. భార్యను చూద్దామనో లేక ఏమి పనిమూలానో అత్తారుంటున్న వీధి లోంచి వెళ్లుతున్నాడు. అదే సమయానికి సూరమ్మ యింట్లో వుంది. రాముడు, శీనయ్య బయట డొక్కునార పేంతున్నారు. బావగారి రాకను గమనించాడు శీనయ్య.

"బావగారు యిల్లా రండి" అన్నాడు శీనయ్య.

"ఓహో బావగారా? రండి. అంత కోప మేమిటండీ?" అంటూ సీతారామయ్యవద్దకు వచ్చాడు.

"నా గొడవ మీ కనవసరం. మీ దారి మీరు చూసుకోండి" అంటూ మూతి ముడిచాడు సీతారామయ్య.

"బావగారూ అక్కడే నిలవండి. మా దారి మేం చూసుకోవటం కోసమే" అంటూ శీనయ్య వచ్చాడు సీతారామయ్యవద్దకు.

"ఏం! అంత గీరగా మాట్లాడుతున్నావు" అన్నాడు సీతారామయ్య.

"మా దొడ్లో బచ్చలితీగ మీ గేదె తినేసింది, నలుగురూ తినే తీగను మీ గేదె పాడుచేసింది. దానికి సంజాయిషీ కావాలి!" అన్నాడు శీనయ్య. రాముడికి తమ్ముడి మాటలేం అర్థం కాలేదు. అసలు బచ్చలితీగ దొడ్లో లేందే శీనయ్య ఆవిధంగా మాట్లాడటం రాముడికి ఆశ్చర్యం వేసింది.

"ఏమిటి మాట్లాడుతున్నావురా! అని సీతారామయ్య యింకా ఏమో మాట్లాడబోయాడు. శీనయ్య సీతారామయ్య దవడమీద ఒకటి గట్టిగా తగిలించాడు. సీతారామయ్య తిరిగి కొట్టబోయేటప్పటికి శీనయ్య అతని మెడలు వంచాడు. ఇంతలో రాముడు వచ్చి యిద్దరినీ విడిపించాడు. సీతారామయ్య కోపంగా వెళ్ళిపోయాడు.

సీతారామయ్య ఆలోచించాడు. గేదెను కొనా లేదు పెట్టా లేదు ఎందు కావిధంగా మాట్లాడాడు శీనయ్య? గేదె లేందే గేదె దొడ్లోకెళ్ళి బచ్చలితీగను తినటం ఏమిటి? ఏమీ అర్థం కాలేదు సీతారామయ్యకి. అయినా ఏమీ లేందే ఎందుకు తనని కొట్టాలి! వాడికి బుద్ధి వుందా! లేదా! పైగా నడివీధిలో ఏమీ లేనిదానికి దవడమీద కొట్టాడు. "కొట్టకండి, ఈమాత్రం దానికే నన్ను కొట్టకండి" అని సూరమ్మ తను కొడుతున్నప్పుడు అంది. అవే మాటలు సీతారామయ్య చెవుల్లో గింగురు మన్నాయి. అవును తను మంచీ చెడ్డా లేకుండా ఒక్క మాటమూలాన కొట్టి వదిలేశాడు. పాపం సూరమ్మ ఎంత బాధపడిందో గెంటేస్తోంటే! "మీరు చంపినా యిక్కడే వుంటాను" అని సూరమ్మ అంటూన్నా, గెంటేశాడు తను. సీతారామయ్యకి ఆలోచిస్తున్నకొద్దీ పిచ్చి ఎత్తినట్లయింది. వెంటనే అత్తారింటికి వెళ్లాడు.

"సూరీ! ఎంత పని చేశాను. ఒక మాటకోసం నిన్ను కొట్టి బాధ పెట్టాను, రా సూరీ!" అంటూ సీతారామయ్య కన్నీరు కార్చాడు.

అప్పుడు గ్రహించుకున్నాడు సీతారామయ్య. ఆ సంగతిగురించే శీనయ్యని చెడామడా కేకలెట్టారు తనూ, తల్లిదండ్రులూ కలసి.

"బావా! తెలుసుకొన్నావా!" అంటూ శీనయ్య వచ్చాడు.

"తమ్ముడూ నేను పొరపాటుగా అర్థం చేసుకొన్నాను" అంది సూరమ్మ తన భర్తను కొట్టినప్పుడు శీనయ్యని తిట్టినందుకు. తల్లిదండ్రులు ఆనందించారు. సీతారామయ్య మెచ్చుకొన్నాడు శీనయ్య తెలివితేటలకు! ★

యజమాని నౌకర్ని పిలిచి కోప్పడ్డాడు: "ఏరా, నేనేం చెప్పాను, నువ్వేం చేశావు?"

"నాకు చేతనైనంతా చేశానండీ."

"ఏడిశావ్. ఇంత బుద్ధి లేని గాడిదకి పని అప్పచెబుతున్నానని ముందే తెలిస్తే నువ్వెందుకూ, ఆ పని నేనే చేసుకునే వాణ్ణిగా."